GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com




SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 21 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పల్లెల్లో కనిపించని ఫాగింగ

- స్టోర్ రూమ్‌లకే పరిమితమైన యంత్రాలు
- ఫాగింగ్ ఆలోచన మరిచిన అధికారులు
- ఎక్కడ కనిపించని ప్రత్యేక అధికారులు, చేతులెత్తేసిన కార్యదర్శులు
- దోమలతో సతమతమవుతున్న ప్రజలు

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, (మాడుగులపల్లి, వేములపల్లి):

అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నట్లు మండలంలోని అన్ని గ్రామాలలో ఫాగింగ్ యంత్రాలు ఉన్నప్పటికీ వాటిని స్టోర్ రూములకే పరిమితం చేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామాల్లో సర్పంచులు లేక ప్రత్యేక

2లో

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు లేవు

- ఏదో వచ్చామా వెళ్ళామా అన్న రీతిగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు
- కల్తీ బిర్యానీ తిన్న నాటి సంఘటన బహిర్గతం చేయలేదు. నేటి సంఘటన బహిర్గతం చేస్తారా ?
- నాడు మున్సిపాలిటీ నేడు కార్పొరేషన్ లో ఎటువంటి అనుమతులు లేని రైస్ గ్రాండ్ రెస్టారెంట్
- అధికారుల అండదండలతో విర్రవీగుతున్న యాజమాన్యం
- మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్న రీతిగా యాజమాన్యం తీరు

2లో



# తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి సదస్సు

- హాజరైన తెలంగాణ పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క

8లో



# పల్లెల్లో కనిపించని ఫాగింగ్..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను నియమిస్తే వారు ఎక్కడ కనిపించకపోవడంతో కార్యదర్శిలే అన్ని తామై చూసుకున్న సరైన నిధులు లేవని చేతులెత్తేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. గ్రామాలలో నీ అభివృద్ధిని సర్పంచులు లేక ప్రత్యేక అధికారుల చేతుల్లో పెడితే కనీసం గ్రామాల వైపు కూడా కన్నెత్తి చూడకపోవడమే కాకుండా ప్రత్యేక అధికారి ఎవరో కూడా తెలియక తమ బాధలు ఎవరికి తెలపాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఒకవైపు వర్షాలు మరోవైపు దోమల బెడదతో జనం అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో నల్గొండ జిల్లా మాడుగులపల్లి, వేములపల్లి మండలలలో నెలకొన్న పరిస్థితులపై క్రైమ్ మిర్రర్ ప్రత్యేక కథనం... మాడుగుల పల్లి మండలం పరిధిలో మొత్తం 28 గ్రామపంచాయతీలు ఉండగా, వేములపల్లి మండలం పరిధిలోని మొత్తం 12 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ ఒక్క గ్రామ పంచాయతీలో కూడా ఫాగింగ్ చేయడం లేదు. ఫాగింగ్ యంత్రాలు 2001లో కొనుగోలు చేశారు. ఒక్కొక్క యంత్రానికి సుమారు 70 వేల నుంచి 80 వేల వరకు వెచ్చించారు. ఆ ఏడాదిలో కొన్నిసార్లు మాత్రమే వినియోగించారు. ఆ తర్వాత వాటిని స్టోర్ రూములకే అంకితం చేశారు గ్రామాల్లో మాత్రం దోమల బెడదతో ప్రజలు అవస్థలు పడుతూ ఆసుపత్రిలో పాలు అవుతున్నారు. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల ఆదేశాలను పంచాయతీ ప్రత్యేక అధికారులు బేకారత్ చేస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు.. వర్షాకాలం కావడంతో పారిశుద్ధ్యం పేరుకుపోయి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉండి దోమల బెడద తీవ్రంగా మారిందని, కనీసం పట్టించుకునే నాథుడే కరువైయాడని వాపుతున్నారు.. గ్రామాల్లో సర్పంచులు లేక గ్రామాల అభివృద్ధిని ప్రత్యేక అధికారులకు అప్పజెప్పినప్పటికీ వారు ఎక్కడ కూడా కనిపించక పోవడమే కాక తమ బాధను విన్నవించడానికి ప్రత్యేక అధికారి ఎవరో కూడా తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. దీంతో గ్రామాలు అపరిశుభ్రంగా మారి దోమల శరవిహారంతో గ్రామాల్లో డెంగ్యూ మలేరియా చికెన్ యూనియన్ లాంటి ప్రమాదకర వ్యాధుల బారిన పడే ప్రాణాల ఆసుపత్రిలో చేరే అవకాశం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. గ్రామాల్లో దోమల నివారణకు పకడిబందిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా పంచాయతీ అధికారులు చెప్పినప్పటికీ వారి మాటలను బెకారత్ చేస్తున్నారు గ్రామ అధికారులు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్‌కు ఎటువంటి అనుమతులు లేవు




భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 20 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు రోజురోజుకి జోరు అందుకుంటున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడంతో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు మూడు పూలు ఆరుకాయలుగా వారి వ్యాపారాలు కొనసాగుతున్నాయి. గత మూడు నెలల క్రితం కుళ్ళిపోయిన బిర్యాని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో రావడంతో బాధితులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే సానిటేషన్ సిబ్బంది స్పందించి రెస్టారెంట్లో కుళ్లిపోయిన బిర్యాని నీ గుర్తించి పరీక్షల నిమిత్తం పంపించినారు. సంఘటన జరిగిన వారం తర్వాత ఫుడ్ ఇన్స్పెక్టర్ బృందం రైస్ గ్రాండ్ హొటల్లో పర్యవేక్షించి అన్ని రకాల శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. కంప్లైంట్ ఇచ్చిన వారికి గాని ఉన్నతాధికారులకు నివేదిక అందజేయకపోవడం వారి పనితనానికి నిదర్శనం. కుళ్ళిపోయిన బిర్యాని సంఘటన జరిగిన రోజే ఫుడ్ ఇన్స్పెక్టర్ రావాల్సింది. కానీ వారు వారం తర్వాత తీరికగా రావడంతో అక్కడ ఏమి జరిగి ఉంటుందో ప్రతి ఒక్కరికి అర్థమైంది. మరలా అటువంటి సంఘటనే ఆగస్టు నెలలో జరిగింది. పాల్వంచ నుంచి వచ్చిన ముగ్గురు యువకులు బిర్యాని తింటుండగా ఒకరికి కుళ్ళిపోయిన బిర్యాని మాంసం రావడంతో వారు యాజమాన్యాన్ని నిలదీయడం యాజమాన్యం వారితో భేరసారాలు జరపడం వారు తిరస్కరించడంతో వారిని బెదిరించడం జరిగింది.ముగ్గురులో ఒకరు హాస్పటల్ పాలు అయిన సంఘటన జరిగింది. వారు ఏకంగా కలెక్టర్ కార్యాలయంలోనే ఫిర్యాదు చేసినారు. అప్పుడు కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ సంఘటన జరిగిన మరుసటి రోజు వచ్చి శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. ఏదో వచ్చామా వెళ్ళామా అన్న తీరుగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు పలువురి బిర్యాని ప్రియులకు ఆగ్రహం తెప్పిస్తుంది. మూడు నెలల క్రితం జరిగిన సంఘటన నేటి వరకు దానికి సంబంధించిన రిపోర్టు బహిర్గతం చేయని ఫుడ్ ఇన్స్పెక్టర్లు. మరలా ఆగస్టులో జరిగిన సంఘటన జరిగిన రోజు రాకుండా మరుసటి రోజు వచ్చిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు. ఇదంతా చూస్తుంటే రెస్టారెంట్లకు అండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ లే అండగా ఉంటున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంఘటన జరిగి ఎన్ని రోజులు అవుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు వాపోతున్నారు. రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు ఆనాటి మున్సిపాలిటీ నుండి గాని నేటి కార్పొరేషన్ నుండి గాని లేవు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆయన కూడా అధికారుల అండదండలతో రైస్ గ్రాండ్ రెస్టారెంట్ మూడు పూలు ఆరు కాయలుగా విరజల్లుతుంది. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు శాశ్వతంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ని ఏర్పాటు చేయాలని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో కుళ్ళిపోయిన బిర్యాని తిన్నవారికి న్యాయం చేయాలని ఇటువంటి రెస్టారెంట్లను తీసివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరకు నిర్మాణం జరిగేలా చూడాలి

- తహాసిల్దార్ శ్రీనివాసరావు

నూతనకల్ (క్రైమ్ మిర్రర్): మండలంలో వివిధ గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చౌక ధరలో జరిగేలా చూడాలని తాసిల్దారు శ్రీనివాసరావు అన్నారు.బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం -ధరల నియంత్రణ పై స్థానిక ఐరన్ ట్రేడర్స్ , తాపీ మేస్త్రీలతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిమెంటు ఐరన్ ఎక్కువ రేట్లకు విక్రయించరాదని, మేస్త్రీలను కూడా ప్రభుత్వము చే నిర్మించబడే ఇందిరమ్మ ఇండ్లును దృష్టిలో ఉంచుకొని తక్కువ రేటుకి నిర్మాణం మొత్తము పూర్తి చేసే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సునీత, హౌసింగ్ ఏఈ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు

- పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్ పల్లి, ఆగస్ట్ 20 (క్రైమ్ మిర్రర్) : భారత రత్న, మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టిముక్కల వెంకటేశ్వరరావు మూసాపేట్ డివిజన్ లో, కెపిహెచ్బి రాజీవ్ సర్కిల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు.



# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

**అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సిడబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణ రక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన



9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. గోదావరి పరిసరాల్లోకి ప్రజలు లోపలికి వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టుల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల పైనుండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలి





**రెక్కలె ఆస్తిగా జీవిస్తున్న ఇల్లు లేని పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**

**భువనగిరి, ఆగష్టు 21(క్రైమ్ మిర్రర్):** ముస్త్యాలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని పేదల ఇండ్ల పై నుండి వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే తొలగించాలని, విద్యుత్ ప్రమాదం నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లెక్కలే ఆస్తిగా ఎలాంటి ఆధారం లేని నిరుపేదలైన కుటుంబాలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బుధవారం భువనగిరి మండలం ముస్త్యాలపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వివిధ వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతు గ్రామంలోని ఎస్సీ కుటుంబాలు నివసించే వార్డులో విద్యుత్ పెద్ద లైను ఇండ్ల పై నుండి వెళ్లడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పలుమార్లు అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం పసునాది ఎల్లయ్యకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే వారికి వేరే స్థలం లేక విద్యుత్తు వైర్ల కిందనే గతంలో ఉన్న గుడిసెను తొలగించి ఇల్లు నిర్మాణం చేస్తున్నారని పలుమార్లు విద్యుత్ వైర్లను ముందు రోడ్డు భాగములనున్న లేదా వెనక భాగంలో వేయమని కోరితే అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఉన్నవాళ్లు తమకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించమంటే వెంటనే తొలగించే అధికారులు పేదలు నివసించే ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బిసి (వడ్డెర) కులానికి చెందిన ఐదు కుటుంబాలకు ఇల్లు లేక ఒక్కొక్క ఇంట్లో పిల్లా జెల్లలతో కాలం వెళ్ళదీస్తున్నారని మరి అలాంటి వాళ్లు ఇల్లు కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ఇవ్వకుండా ఆర్థిక స్తోమత ఉన్న వారికి ఇండ్లు ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్ అని నర్సింహ అధికారులను ప్రశ్నించారు. ఇండ్లు ఇవ్వమంటే రాజకీయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వము తమ ఎన్నికల హామీలు ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి అర్హత ఉండి ఇల్లు లేకున్నా ఎందుకు ఇవ్వడం లేదని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయాలు మానుకొని అర్హత ఉన్న వారందరికీ తక్షణం ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని సూచించారు. లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య, సిపిఎం సభ్యులు, గ్రామ ప్రజలు పసునాది ఎల్లయ్య, రమేష్ నర్సింహ, సుర్పంగా రవి, పసునాది రాములు, నరేష్, బోదాసు మహేందర్, బోదాసు శేఖర్, నవీన్, యాదగిరి, లక్ష్మి పాల్గొన్నారు.





# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు


**రామడుగు, ఆగష్టు 20(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ) రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఆధునికరణ, ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల మాజీ సర్పంచ్ కొల, రమేష్ మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శీను జెట్టిపల్లి వీరయ్య తడగొండ నర్సిమ్ బాబు ,హనుమంతు, నరసయ్య, అంజయ్య, బాపురాజు, ఆంజనేయులు, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# తురుక కాశల సమస్యల పరిష్కరించాలి

**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం అందజేసిన-రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్**

**సంస్థాన్ నారాయణపూర్, ఆగష్టు 20(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయానికి వెళ్లి తురకకాశల సమస్యల గురించి తీన్మార్ మల్లన్నకు క్లుప్తంగా వివరించారు. అనంతరం తురక సమస్యల పరిష్కారాని కై వినతి పత్రాన్ని అందించి, తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ తుర్కకాశల సమస్యలపై అసెంబ్లీలో తప్పకుండా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడే సాబ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రహీం తదితరులు పాల్గొన్నారు.





# సిఎంఆర్ చెక్కుల పంపిణీ

**రామడుగు, ఆగష్టు 20(క్రైమ్ మిర్రర్):**రామడుగు మండల కేంద్రానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ) బుధవారం రోజున రామడుగు మండల కేంద్రంలో రైతు వేదికలో 84 కుటుంబాలకు 2,540,500 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం రేవంత్ రెడ్డి నిలిచారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలి పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ సర్పంచ్ కొల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి,రాజమల్లయ్య,బాల గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ చంద్రారెడ్డి,నరేందర్ రెడ్డి, డైరెక్టర్ స్వామి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, కనకయ్య, అంజయ్య, రాజేశం, మల్లేశం, బాపురాజు, మధు, రామ్ రెడ్డి, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గా అయితరాజు అభయేందర్



**సంస్థాన్ నారాయణపూర ఆగష్టు 20(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జిగా అయితరాజు అభయేందర్ ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ప్రకటన లో తెలియజేశారు.

## దేశంలో టెక్నాలజీని అభివృద్ధి చేసి రాజీవ్ గాంధీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలో దేశంలో టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేశారని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రము లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా పసుల అశోక్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి, ఎన్నో సంస్కరణలు చేసిన ఘనతరాజీవ్ గాంధీకి దక్కిందన్నారు...ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్ యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, మూడ్ మోహన్ నాయక్, ఎన్ఎస్యూఐ మండల కోఆర్డినేటర్ మరికంటి అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతుల మహేష్, రవి, లింగయ్య, సైదులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# చట్టం ప్రకారమే న్యాయంగా వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** వైద్య ఆరోగ్యశాఖలో వైద్యం సేవలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం చెపుతున్న రూల్స్, అమెండ్మెంట్స్, నిబంధనల ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్లకు ప్రగతి మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. డాక్టర్లు ఎంతో నిపుణులైనప్పటికీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి.ఆక్ట్, ఎం.టి.పి.ఆక్ట్, ఐ.వి.ఎఫ్, సరోగసి నియమాలు, నిబంధనలు పాటిస్తూనే నాణ్యమైన సేవలు అందించాలని, ప్రజల నుంచి ప్రతీసారి విజ్ఞాపణలు వస్తున్నాయని, తెల్వక కొందరు, తెలిసీ కూడా కొందరు పాటించాల్సిన పద్ధతులను పక్కకు పెట్టి వ్యవహరిస్తున్నారని, అలా కాకుండా చట్టాలు చెప్తున్న నియమాలను, నిబంధనలను పాటిస్తూ పరదర్శకంగా వుండాలని, ట్రైన్డ్ ఆసుపత్రి స్టాఫ్ ఉండాలని, ఆసుపత్రి పరిసరాలు బాగుండాలని, వాటర్, ఫైర్ సేఫ్టీ మెజర్స్, ఆసుపత్రి పార్కింగ్ నియమాలు తప్పక పాటించాలని, తప్పానోసారిగా అందరు రిజిస్ట్రేషన్ చేయించుకొని హాస్పటల్స్ రన్నింగ్ చేయాలనీ, రాష్ట్రంలో ఖమ్మం పేరు ఎవరు చెడకొట్టవద్దని, ఆడపిల్లలను రక్షించే బాధ్యతను అందరం తీసుకుందామని, వైద్యశాఖ అధికారులతో పాటు మీకు కూడా వైద్యశాఖ సేవల చట్టాలపై ఓరియంటేషన్ అవసరమని స్టేట్ ట్రైనర్లతో ఇప్పిస్తున్నామని, రికార్డులు, రిజిస్టర్లు, ఆన్లైన్, ఆఫ్లైన్ రిపోర్ట్స్ సరిగ్గా సబ్మిట్ చేయాలనీ, ఏమైనా ప్రాబ్లమ్స్ వుంటే చెప్పండని డాక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్లను అడిగారు. ఇద్దరు డాక్టర్లు తమ సమస్యలను, అనుమానాలను అడిగారు. అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ డాక్టర్లు పాటించాల్సిన చట్ట నిబంధనలు, నియమాలు, పద్ధతులు వివరించి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకటరమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. ఐ. ఎం. ఏ. జిల్లా అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణ రావు, స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు , రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డి.పి.ఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డి.డి.ఎం. నాగరాజు, డి.ఎస్.ఓ. వేణు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట ప్రతినిధిఆగస్టు 20 (క్రైమ్ మిర్రర్):** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కోస్గి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. బుధవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు ఎస్సైగా రెండు స్టార్ లను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.



ఎస్సైగా పదోన్నతి పొందిన ఆంజనేయులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2 గా బదిలీ చేయడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మున్సిపాలిటీలోని శ్రీ కనకదుర్గమ్మ గుడి సెంటర్లో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి, ఎద్దుల పూరి కృష్ణ, ఎన్కే ఇబ్రహీం, కోనేటి కృష్ణ,దేశపాకరాజేష్, శ్రీను,శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా భోనాల ఉత్సవాలు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉరుమడ్ల గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాల లో శ్రావణ మాసం చివరి వారం కావడంతో విద్యార్థి ని విద్యార్థులు భక్తి శ్రద్ధల తో పసుపు కుంకుమ ల తో అలంకరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల వ్యవహారకర్త గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహా, పల్లె జనార్ధన్, ఉయ్యాల శేఖర్ , హంస శ్రీ,నిర్మల మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్థకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్, పోలా రాజేందర్, అప్పయ్యపల్లి శ్రీనివాస్, జూలూరు సత్యం, జూలూరు ప్రకాష్, పాలకూర రవి గౌడ్, గణేష్ దార మౌని, శివ్వా జగదీశ్వర్, గోవింద చంద్రయ్య, బాదం రాఘవేందర్, గుగ్గిలాషంకర్, జూలూరు సాయిబాబు, నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్టీసీ డిపో నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు.

- పుణ్యక్షేత్ర దర్శని కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే....

దేవరకొండ టౌన్ ఆగస్టు 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుణ్య క్షేత్ర దర్శిని(యాత్రలు) పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల్లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన కర పత్రాలను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆవిష్కరించి మాట్లాడారు. దేవరకొండ ఆర్టీసీ డిపో వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ అందిస్తున్న సేవలను దేవరకొండ హాలియా ప్రాంత భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.



## దేవరకొండ విలేకరుల సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

- విలేకరుల సమస్యలను పరిష్కరిస్తాం ....
- విలేకరులు సమాజంలో ఫోర్త్ పిల్లర్స్.....
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విలేకరులను గౌరవిస్తాం...
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...



దేవరకొండ టౌన్ ఆగస్టు 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశానుసారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.. సమాజంలో విలేకరులు ఫోర్త్ పిల్లర్స్ లాంటివారని విలేకరుల సమస్యల కోసం వారికి ప్రభుత్వం నుండి రావలసిన ఉపయోగాలను తప్పకుండా అందించడం కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్క విలేఖరి సమాజ శ్రేయస్సు కోసం కష్టపడుతూ. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులతో, రాజకీయ నాయకులతో కలిసిమెలిసి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్ లు మాట్లాడుతూ.. దేవరకొండ ప్రెస్ క్లబ్ విలేకరుల కోసం ప్రెస్ క్లబ్ భవనాన్ని, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమావేశాలలో విలేకరుల కోసం ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని , మరియు అర్హత కలిగిన విలేకరులకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని కోరారు.. అలాగే దేవరకొండ ప్రెస్ క్లబ్ సభ్యులంతా కలిసి విలేకరుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందించారు.. ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రెస్ క్లబ్ మిత్రులు, అన్ని సంస్థలలో పనిచేసే టౌన్ , డివిజన్, ఆర్ సి ఇన్చార్జి విలేకరులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు..

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

- కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య..
- ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ప్రపంచంతో పోటీ పడేలా మార్చిన దూర దృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నవాబ్ పేట్ మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య అన్నారు.బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి మండలాధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఆధునికరణ, ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని చెప్పారు.ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ,యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని అన్నారు.రాజీవ్ గాంధీ దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్,నాయకులు యాదగిరి, శ్రీనివాస్,భుజంగం,పరమేష్, పాండు,తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరపాలి



నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): రాబోయే వినాయక చవితి దసరా దీపావళి పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని నూతనకల్ ఎస్సై నాగరాజు అన్నారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండప నిర్వాహకులతో బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ,ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుపుకోవాలని తెలిపారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు. రాత్రి సమయంలో మండపం వద్దనే పడుకోవాలని, డీజే లకు పర్మిషన్ లేదని, ఎవరైనా పోలీస్ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,ఎంపీవో శశికళ, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## యాంత్రికరణతో రైతులకు అధిక లాభాలు

- మహీంద్రా ట్రాక్టర్స్ జిఎం అమర్నాథ్



చండూర్, క్రైమ్ మిర్రర్: నేటి ఆధునిక పరిస్థితుల్లో రైతులు యాంత్రికరణతో అధిక లాభాలు పొందవచ్చు అని మహీంద్రా ట్రాక్టర్స్ జిఎం అమర్నాథ్ అన్నారు. బుధవారం చండూరులోని మహేంద్ర షో రూమ్ లో రైతులు, మెకానికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి పరిస్థితుల్లో కూలీల కొరత అధిగమించడానికి రైతులు యాంత్రికలను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించొచ్చు అన్నారు . మహీంద్రాలో మినీ ట్రాక్టర్లతో గుంటుక దంతే తోపాటు ఎరువులు వేసుకునే యంత్రాలు, పురుగు మందులు పిచికారి చేసుకునే యంత్రాలు, అందుబాటులో ఉన్నాయని వాటి ద్వారా కూలీల కొరత తగ్గించుకొని అధిక దిగుబడుకు సాధించి అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో టీఎం బాలకృష్ణ, జిల్లా మేనేజర్ వేణుగోపాల్, చండూరు బ్రాంచ్ మేనేజర్ కేసాని సంజీవరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే నా జీవితం అంకితం





- కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసమే
- మాజీ జెడ్పిటీసి జరుపుల దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రజాసేవ కోసమే నా జీవితం అంకితం.. నా చివరి శ్వాస వరకు ప్రజల కోసమే పని చేస్తానని మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో దశరథ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యకర్తలు అభిమానుల మధ్యన దశరథ్ నాయక్ భారీ ర్యాలీతో బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను కార్యకర్తలు పండగల జరుపుకున్నారు. శాలువాలు, పూలమాలలు, బాణసంచాలు పేల్చి తమ అభిమాన నాయకుడిపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. 24 గంటలు ప్రజాసేవ అంటూ ప్రజల నడుమ కనిపించే తమ అభిమాన నాయకుడిని జన్మదిన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని కార్యకర్తలు తెలిపారు. అధికారం ఉన్న లేకున్నా ఎల్లవేళలా తమ కష్టాలను తీర్చడానికి మండలంలో ఒక నాయకుడు ఉన్నాడని భరోసా తమకు ఉందని తెలిపారు. దశరథ్ నాయక్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావును మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంపాల్ నాయక్ తో కలిసి కేటీఆర్ ను కలిశారు. దశరథ్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అసలైన ఓట్ చోరీ కాంగ్రెస్ పార్టీయే...

- అబద్ధాలు ఆడడంలో కాంగ్రెస్ కు ఆస్కార్ అవార్డు...
- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...

**జగిత్యాల జిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపెల్లి:ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తుకొస్తాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకొని ప్రజాస్వామ్యం,రాజ్యాంగం ప్రమాదంలో పడిందని మైనారిటీలు ప్రమాదంలో ఉన్నారని రిజర్వేషన్లు ప్రమాదంలో ఉన్నాయని హిందీ భాషను రాష్ట్రాలపై బలవంతంగా రుద్దడం వలన ప్రాంతీయ భాషలు ప్రమాదంలో పడ్డాయని దుష్ప్రచారం చేసి ఇప్పుడు కొత్తగా మీ ఓటు ప్రమాదంలో పడిందని ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి మీ ఓటును దొంగిలిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని కానీ ఇవన్నీ ఏవీ ప్రమాదంలో పడలేదని ప్రమాదంలో పడింది 65సంవత్సరాలు దేశాన్ని పాలించిన నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడబోతుందని తెలుసుకొని దేశప్రజల దృష్టిని మరల్చడానికి ఓటు చోరీ అంటూ రోడ్లపై తిరుగుతున్నారని పేర్కొన్నారు. స్వాతంత్రానంతరం నెహ్రూ కాలం నుండి అసలైన ఓటు చోరీ కి పాల్పడింది నెహ్రూ కుటుంబ సభ్యులేనని విమర్శించారు. 1947 సంవత్సరంలో మొదటి సారిగా ప్రధానమంత్రి ఎన్నికకు రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకుగాను 12ఓట్లు సాధించిన సర్దార్ పటేల్ ప్రధాన మంత్రి కాకుండా ఒక్క ఓటు వచ్చిన నెహ్రూ ప్రధాన మంత్రి అయి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు. తర్వాత అడ్డదారిలో గెలిచిన ఇందిరాగాంధీ నియామకం చెల్లదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇస్తే తీర్పును కాలరాసి అత్యవసర పరిస్థితి ప్రకటించి ఓటు చోరికి పాల్పడ్డారని అన్నారు. 1968లో సోనియా వివాహం జరిగితే 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదని కాని 1983లో జరిగిన ఎన్నికల్లో సోనియా ఓటు వేసి ఓటు చోరికి పాల్పడిందని పీవీ నరసింహ రావు ప్రధాన మంత్రి అయ్యక జరిగిన బల ప్రదర్శనలో



పార్లమెంటు సాక్షిగా ఎంపీలను కొనుగోలు చేసి డబ్బుల సూటుకేసులు మార్చుకొని ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసి ఓటు చోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 100నియోజకవర్గాల్లో ఓటు చోరీ జరిగింది అని చేస్తున్న ప్రచారం అది నిజమే అయితే కాంగ్రెస్ పార్టీ గెలిచిన 99 నియోజకవర్గాలతో పాటు హైదరాబాద్ నుండి గెలిచిన అసదుద్దీన్ నియోజవర్గాల్లో ఓటు చోరీ జరిగినట్లు రాహుల్ గాంధీ ఒప్పుకోవాలని అన్నారు. బిజెపి ఓటు చోరికి పాల్పడేది అయితే వాజపేయి గారు ఒక్క ఓటు తేడాతో ప్రధాన మంత్రి పీఠాన్ని వదులుకునే వారు కాదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తెరగాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భారతదేశాన్ని ధర్మ సత్రంగా మార్చి పాకిస్థాన్,ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ల నుండి వచ్చిన రోహింగ్యాలకు అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకుందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ నిజంగా గాంధేయవాదానికి కట్టుబడి ఉంటే భారత ఎన్నికల సంఘం చేపట్టిన బోగస్ ఓటర్ల ఏరివేతకు సహకరించాలని స్వచ్ఛ భారత్ లో భాగంగానే బోగస్ ఓటర్ల తొలగింపు కార్యక్రమం ఎన్నికల సంఘం చేపట్టిందని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్,మాజీ బిజెవైఎం మండల అధ్యక్షుడు లక్కాకుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు..

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

- నవాబ్ పేట్ ఎస్సై జీ. పుండ్లిక్.



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** మండలంలో ఈనెల 27 నుండి జరిగే గణేష్ ఉత్సవాలకు నిర్వాహవులు పోలీస్ స్టేషన్లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నవాబ్ పేట్ ఎస్సై జీ.పుండ్లిక్ అన్నారు.బుధవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో అప్లై చేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్కు దరఖాస్తు కాపీ ఖచ్చితంగా సమర్పించాలన్నారు.ముఖ్యంగా నిర్వాహకులు వారి ఫోన్ నెంబర్, విగ్రహం ఎత్తు,స్థలం,నిమజ్జనం చేసే తేదీలతో కూడిన వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.డీజె సౌండ్లు,ఉండొద్దని చెప్పారు.మండలంలోని అన్ని చెరువులలో నీళ్లు నిండుగా ఉండడంతో ప్రజలు నిమజ్జనం రోజు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చుకొని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా గ్రామంలో యువకులు గ్రామ పెద్దలు,గ్రామస్తులు జాగ్రత్తలు పాటిస్తూ పై నియమ నిబంధనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎటువంటి సందేహాలు ఉన్నా నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670039 కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# రిపోర్టర్ ముసిని అంజన్ కుమార్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే...

- ముసిని అంజన్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...

**దేవరకొండ టౌన్ ఆగస్టు 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముసిని అంజన్ కుమార్ నీలగిరి వార్త రిపోర్టర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని అంజన్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముసిని అంజన్ కుమార్ నాకు గత 30 సంవత్సరాల నుండి పరిచయస్తుడని మంచి మానవతా విలువలు కలిగిన మిత్రుడని , సున్నితమైన మనసు గల అంజన్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.. ఈ కార్యక్రమంలో దేవరకొండ ప్రెస్ క్లబ్ విలేకరులు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా, విలేకరులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...



# తెలంగాణలో 'ఏకైక స్వయంభు ఆలయం'

- అమ్మవారితో పాటు 108 నాగ విగ్రహాలు..



క్రైమ్ మిర్రర్, గన్నేరువరం, కరీంనగర్: కరీంనగర్ జిల్లా, గన్నేరువరం మండలం, కాశింపేట గ్రామంలో ఉన్న మానస దేవి ఆలయం 800 సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలిసిందని చెబుతారు. మానసాదేవి మహా క్షేత్రం మహిమాన్విత దేవతగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మనసారా భక్తుల కోరికలు కోరితే అమ్మవారు తీరుస్తుందని నమ్ముతారు. పూర్వం ఇక్కడ వీరభద్ర స్వామి దేవాలయం ఉండేది. విగ్రహం కాస్త పక్కకు ఒరిగి ఉండడంతో విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠించాలని గ్రామ ప్రజలు భావించారని, వీరభద్ర స్వామిని తీసుకెళ్తుండగా విగ్రహం కింద మానసాదేవి ప్రత్యక్షమైందని గ్రామస్తులు తెలిపారు. అలాగే ఇక్కడ అమ్మవారితో పాటు 108 నాగ విగ్రహాలు, నాగేంద్రస్వామి విగ్రహాలు ఉండటం విశేషం. సర్పదోషం వున్నవారు వీటిపై నీళ్లు పోసి మనసారా వేడుకుంటే తప్పకుండా నివారణ జరుగుతుందని భక్తులు నమ్ముతారు. ఇంతటి విశేషమైన ఆలయంను జయశంకర్ జిల్లా మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామంలోని శివాకేశవాలయ అర్చకులు వంగల సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో బుధవారం పాతిక మంది భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నరు.

# పేదల సొంతింటి కలలు నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నూతనకల్ ( క్రైమ్ మిర్రర్): పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం నూతనకల్ మండలం కొత్తతండలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ శ్రీను నాయక్, గుగులోతు బాలు, బాలకోటి, సంధ్యా, భూక్య రమేష్ బానోత్ వెంకన్న, వాంకుడోత్ అమీర్య బానోత్ కిషన్ శివ మనోహార్, గుగులోతు బాలాజీ శంకర్ రాము వాంకుడోత్ సుధాకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్ మల్కాజిగిరి: భారతదేశాన్ని ప్రపంచంతో పోటీ పడేలా చేసిన దూర దృష్టి గల నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఎస్సార్ ప్రసాద్ ఇందిరా చంద్రశేఖర్ పేర్కొన్నారు రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా నేరేడుమెట్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఆధునికరణ, ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని చెప్పారు.ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ,యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని అన్నారు.రాజీవ్ గాంధీ దేశ సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ నాయకులు పి. చెంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్. చెంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ వెంకటేష్( వెంకు ) గోకుల్,ప్రభ, రాఘవన్, 136 డివిజన్ ప్రెసిడెంట్ చిర రాజలింగం, వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, జెనరల్ సెక్రెటరీ ప్రవీణ్ జాన్సన్,మహేష్ యాదవ్,శ్రీనివాస్ ముదిరాజ్ రాజు, నర్సింగ్రావు , రవీందర్,కృష్ణ, నారాయణ రెడ్డి అజయ్, కనకరాజు, మురళి,శంకర్ రావు మహిళా ప్రెసిడెంట్ విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరీ విజయలక్ష్మి, మైథిలి సుధా,మల్లిక,సుధా, విజయలక్ష్మి,శ్రీలత పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకలు

గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు అన్నెపర్తి మోష జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో యాదగిరి ఆవుల శివ ఎండి ఉస్మాన్ శ్రీరాముల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టిలో తెలుగు మాణిక్యం

- రైతు బిడ్డ పోలె అశ్వినికి దక్కిన గౌరవం.
- ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎ తెలుగు గోల్డ్ మెడల్ కు ఎంపిక.
- తెలంగాణ గవర్నర్, ఇస్రో ఛైర్మన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ బహుకరణ.

హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): చదువుకు పేదరికానికి సంబంధం లేదని, కొన్ని విషయాలు చూస్తే తెలుస్తుంది. పేదరికాన్ని ఎదురుకొని బంగారు పతకానికి ఎంపికైంది తెలుగు బిడ్డ. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నందు, యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ గవర్నర్ బిష్ణుదేవ్ శర్మ, ఇస్రో ఛైర్మన్ నారాయణ్, యూనివర్శిటీ అధ్యాపక బృందం పాల్గొన్నారు. 2023-24 సంవత్సరానికి ఎంఎ తెలుగు డిపార్ట్మెంట్ లో, అత్యధిక మార్కులతో ప్రతిభను చాటిన మారుమూల గ్రామీణ ప్రాంతంలో విద్యను అభ్యసించి, ప్రభుత్వ టీచర్ గా వెలిగిన పోలె అశ్వినికి, ఉస్మానియా యూనివర్సిటీ ఎంఎ తెలుగులో గోల్డ్ మెడల్ ను బహుకరించింది. తెలంగాణ గవర్నర్, ఇస్రో ఛైర్మన్ చేతుల మీదుగా పోలె అశ్వినికి గోల్డ్ మెడల్ ను అందించారు. పోలె అశ్విని చదువులలోనే కాదు మంచి రచయిత, తన రచనలతో సామాజిక చైతన్యాన్ని మేలుకొలుపుతూ, తన కలం సహాని ద్వారా అక్షర వెలుగులను అందిస్తుంది. ఆమె గోల్డ్ మెడల్ సాధించడం పట్ల, తనకు విద్యను అందించిన గురువులను ఆమె కొనయాడింది. మారుమూల గ్రామంలో అత్యంత పేదరిక కుటుంబం నుండి, ఎన్నో అవవరోధాలను, అవమానల్ని ఎదురుకొని, తన తల్లితండ్రుల సహకారంతో ఉన్నత విద్యను అభ్యశించానని ఆమె అన్నారు. ఆడపిల్లకు చదువు వద్దని చెప్పే ఈ కాలంలో, తనకు అవకాశం



కల్పించిన తల్లితండ్రులకు, చదువుకునే హక్కును కలిపించిన రాజ్యాంగ పితమహుదు అంబెద్కర్ కు, తన గోల్డ్ మెడల్ అకింతమిస్తున్నాని ఆనందాన్ని వ్యక్తం చేసింది. త్వరలోనే తను రచించిన సిరార్చి పుస్తకాన్ని ఆవిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. మట్టిలోని తెలుగు మాణిక్యం పోలె అశ్విని, ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని తన కుంటుంబ సభ్యులు, గురువులు అభినందించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి 03 రోజుల జైలు శిక్ష



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ ఆగస్టు 20 :** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో డ్రంక్ డ్రైవ్ లో దొరికిన 4 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరి ఖని, వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 3 గురికి 9,000/- రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన కొల్లూరి ప్రసాద్ కు లి03 రోజుల జైలు శిక్షలి విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది. రాజేశ్వర రావులి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామగుండం

# దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలనీ సంతకాల సేకరణ

**సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**

**బాలానగర్, ఆగస్ట్ 20 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ లోని దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని దిల్ కుష్ నగర్ ఎస్ వి మోడల్ స్కూల్ దగ్గర సీపీఎం పార్టీ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ 1999 నుండి జీడిమెట్ల బస్ డిపో నుండి చింతల్, పాపిరెడ్డి నగర్, బాల్ రెడ్డి నగర్, పద్మ నగర్ గుండా దిల్ కుష్ నగర్ కీ ఆర్టీసి బస్ వచ్చేది. గత రెండు సం. ల క్రితం రోడ్ ల మరమ్మతుల పనుల కారణం గా బస్ నిలిపేశారు. సిసి రోడ్ ల పనులు పూర్తి అయి 1సం. అయినా కానీ ఇప్పటి వరకు బస్ లు రావడం లేదు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని జీడిమెట్ల డిపో మేనేజర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి సంతకాల సేకరణ రూపంలో నిరసన వ్యక్తం చేశారు. ఆర్టిసి బస్సు దిల్ కుష్ నగర్ కు వచ్చేవరకు ఎర్రజెండా సిపిఐ ఎం ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, స్థానిక ప్రజలు సువర్ణ, భాగ్య, మాధవి లత, మాబ్జాన్, రమాదేవి, షమీం,ఆగ్జరీ, మున్వర్,పాషా, పాయాజ్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.




# పి.డి.ఎస్.యూ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం:**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 20:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా కార్యలయంలో జరిగింది. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార కా..జార్జిరెడ్డి మరియు తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచింది. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 16, 17 తేదీలలో జిల్లా కార్యవర్గం నిర్వహించుకోబోతున్నది. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రిని కేటాయించే పరిస్థితి కనబడటం లేదు. రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయి. గురుకులాలలో విష ఆహారం తిని విద్యార్థులు మరణాలపాలవుతున్నారు. సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయగా మారినాయి. సమస్య ఉత్పన్నమైయినప్పుడు మాత్రమే అధికారులు విద్యాలయాలను పర్యవేక్షించడం తప్ప పరిష్కరించిన పాపాన ఏ అధికారి గాని పాలకులు గాని లేరు. జిల్లాకు యూనివర్సిటీలో భాగంగా భద్రాద్రి జిల్లాకు యూనివర్సిటీ డిమాండ్ చేయగా ఎర్త్ యూనివర్సిటీని ప్రకటించి దాని అభివృద్ధిని మరిచారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని హామీకే పరిమితం చేసింది. విద్యారంగా అభివృద్ధిలో గిరిజన ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నాటి నుంచి నేటికీ అన్యాయమే జరుగుతుంది. ఈ జిల్లా సంపదను తరలించుకోవడమే తప్ప ఇక్కడ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనలోనే పాలకులు లేరు.దవిద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్నో ఉద్యమాలను నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా మహసభను సెప్టెంబరు 16, 17 తేదీలలో నిర్వహించుకోబోతున్నది. ఈ మహాసభలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా జిల్లా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి. విజయ్.డి. అరుణ్. పల్లవి బి. ప్రశాంత్. సందీప్. శశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రారంభమైన రాష్ట్రస్థాయి సదస్సు



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ పోలీస్ అకాడమీలో తొలి మహిళా పోలీస్ అధికారుల మూడు రోజుల సదస్సు బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సదస్సులో పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్త్ మొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్ట్రస్థాయి సదస్సు లక్ష్యాలను, సదస్సులో చేర్చించే ముఖ్యాంశాలను మంత్రికి వివరించారు. ఈ మూడు రోజుల సదస్సులో కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారులందరూ ఐదు గ్రూపులుగా చర్చించి ఒక నివేధికను ముఖ్యమంత్రికి అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లవేళలా సహకరిస్తుందని తెలిపారు. మహిళా అధికారులందరూ డెడికేషన్, డిసిప్లేన్, డిగ్నిటితో పని చేయాలని కోరారు. సదస్సులో పాల్గొన్న మహిళ అధికారులకు మీరంతా కరేజ్, కమిట్మెంట్తో పని చేస్తూ పరిస్థితులకు అనుగుణంగా చేంజ్ కావాలని కోరారు. ఈ సదస్సులో మీ సమస్యలపై చర్చించి మంచి సూచనలు రూపొందించాలన్నారు. మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందుకు గర్వపడుతున్నామన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా పోలీస్ అధికారులకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని, భవిష్యత్లో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండేందుకు ప్రభ్వుం కట్టుబడి ఉందన్నారు. మహిళా పోలీసు అధికారుల శిక్షణ, భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టిపెడతామని తెలిపారు. మహిళా పోలీసుల సమస్యల కోసం డీజీపీ ప్రత్యేకమైన ఒక సెల్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. మహిళా పోలీసుల కోసం తమిళనాడు, ఇతర రాష్ట్రాలలో మహిళా అధికారులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కలిపించిన విధంగా వాటిని స్టడీ కోసం ఒక టీంని ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా మహిళా అధికారుల ఆరోగ్యం కోసం, మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారులే పోలీస్స్టేషన్లో బాధితులుగా మారవద్దని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 పోలీస్స్టేషన్లు, ఇతర యూనిఫామ్ డిపార్ట్మెంట్స్ అయిన జైళ్ల శాఖ, అటవీ శాఖ నుంచి దాదాపు 400 మంది అధికారులు పాల్గొన్నారు. వీరికి ఈ మూడు రోజులు అకాడమీలోనే వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ సదస్సులో మంత్రి సీతక్కను అకాడమీ డైరెక్టర్ ఇతర సీనియర్ అధికారులు శాలువాలతో సత్కరించి మెమోంటోలు అందించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి హాజరైన డీజీపీ వినీత్ను, అడిషనల్ డీజీ స్వాతిలక్రా, బాలనాగదేవి, చారుసిన్హాలను మెమోంటోలతో అకాడమీ డైరెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి.కవిత, వెంకటేశ్వర్లు, రమా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.